నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 10, డిసెంబర్ 2024 పేజీలు - 8

# స్పటిక లింగానికి పూజలు నిర్వహిస్తున్న పూజారులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్ర నామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ

# ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సోమవారం ఆమె సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల ,60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్‌పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి,వార్డ్ అధికారులు లేనిచోట టీఎ లేదా ఇతర నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు, 182 వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని చెప్పారు. ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని తెలిపారు. దరఖాస్తుదారు బిపిఎల్ వర్గం, ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం,చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల, బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించటలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఈడి ఎం.దుర్గారావ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, సర్వేయర్లు, తదితరులు హాజరయ్యారు.

# నూతన కానిస్టేబుల్‌లకు పోలీస్ స్టేషన్‌ల వారీగా కేటాయింపు

## విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## శిక్షణలో నేర్చుకున్న అంశాలు వృత్తిరీత్యా అమలుపరచాలి జిల్లా ఎస్పి





**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చిన 290 మంది నూతన సివిల్ కానిస్టేబుల్స్‌కు పోలీసు స్టేషన్ల వారీగా విధుల నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్‌లకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు పై ఉంటుంది కావున చక్కని యూనిఫాంలో క్రమశిక్షణతో, బాధ్యతగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తించాలని అన్నారు. వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి న్యాయం జరిగే విధంగా ధైర్యం, భరోసా కల్పించి పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి రీత్యా అమలుపరుస్తూ, క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి,

మిగతా 2లో

# 1.640 గ్రాముల గంజాయి సీజ్ చేసిన మోతే పోలీసులు

## 6 గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగినది

## నిందితుల నుండి 40,000 విలువ గల 1 కేజీ.640 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్స్ మూడు బైక్స్ స్వాధీనం




మోతె, మేజర్‌న్యూస్ : వివరాల్లోకి వెళితే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 19 సంవత్సరాల సుభాష్ హంతాల (ఏ-1) అనే వ్యక్తి గంజాయి తాగటం అలవాటు ఉన్నది, గంజాయి ఇతరులకు అమ్ముతూ వ్యాపారం చేసేవాడు. ఇతడు ఒరిస్సా రాష్ట్రంలోని గొల్లూరు ప్రాంతం చుట్టుపక్కల గంజాయిని కొనుగోలు చేసేవాడు. సుభాష్ నెల రోజుల క్రితం రైలులో అరకు వెళుచుండగా ఏ-2 బత్తుల హరీష్, ఏ-3 బత్తుల విరాట్ అనే ఇద్దరు ఖమ్మం జిల్లాకు చెందినవారు అతనికి పరిచయమైనారు అప్పటినుండి బత్తుల హరీష్ బత్తుల విరాట్‌లు సుభాష్ నుండి గంజాయి కొనుగోలు చేసి అమ్ముచుండేవారు. ఈనెల 5వ తేదీన బత్తుల హరీష్ బత్తుల విరాట్ ఇద్దరు సుభాష్ కు ఫోన్ చేసి గంజాయి కావాలని దాన్ని తీసుకొని ఖమ్మం రమ్మని ఎక్కువ డబ్బులు ఇస్తామని చెప్పగా సుభాష్ 8వ తేదీ గంజాయిని రెండు బ్రౌన్ కలర్ ప్యాకెట్లలో ప్యాక్ చేసుకొని కాలేజీ హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకొని

మిగతా 2లో

సూర్య



# ఘనంగా వేదిరే రామచంద్రారెడ్డి వర్ధంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని స్థానిక టూరిజం పార్కులో సోమవారము ప్రథమ భూధాత వేదిరే రామచంద్రారెడ్డి 37వ వర్ధంతిని వినోబా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిరే రామచంద్రారెడ్డి, భూదానోద్యమానికి నాంది పలికిన ఆచార్య వినోబాభావే కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ మోటే రజిత రాజు, వినోబా సేవా సంఘం ఉపాధ్యక్షుడు కొయ్యడ నరసింహా గౌడ్, ప్రధాన కార్యదర్శి వేషాల మురళి, భారత భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేద్వార లెప్రసి కేసులను గుర్తించిన వైద్యాధికారులు



కనగల్, మేజర్‌న్యూస్ ః లెప్రసి క్యాంపైన్‌లో భాగంగా సోమవారం ఇంటింటి సర్వేను కనగల్ వైద్యాధికారుల బృందం సర్వే నిర్వహించారు. ఈ సర్వే బృందంను స్టేట్ ఎల్‌సీడీసీ మానిటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, పీఎంవో భగవాన్ నాయక్, డీపీఎంవో హనీఫ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెప్రసి కేసులను గుర్తించి కనగల్ పీహెచ్‌సీ నందు నిర్ధారణ చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమ గత 2వ తేది నుంచి 15వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రామకృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# రక్తదాతలు స్వచ్ఛంఁదంగా ముందుకు రావాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛంఁదంగా ముందుకు రావాలని జతచైతన్య ట్రస్ట్ అఁధ్యఁడు పార సాయి కోరారు. సోమవారం పట్టణంలోని సిం"దూ హాస్పటల్‌లో భద్రమ్మ అనే మహిళకు రెండు యూనిట్ల బి పాజిటివ్ రక్తం అవసరం కాగా రోగి కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులను సంప్రదించడంతో వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ దాత అయిన జక్కుల శివతో మాట్లాడి కోదాడలోని తిరుమల బ్లడ్ ్యాంకు వద్దకు తీసుకవెళ్లి ఒక యూనిట్ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార సాయి మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణప్రాయ స్థితిలో ఉన్నవారిని కాపాడుకోవచ్చన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండు, మూడుసార్లు రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్,నవీన్,కాశీవిశ్వనాఁద్, సాయి, జయంత్ పాల్గొన్నారు.

# ఎంపిడివోకు పంచాయతీ కార్యదర్శుల వినతిపత్రం అందచేత



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ కార్యదర్శులకు కేటాయించడం వలన కార్యదర్శులకు అదనపు భారం పడుతుందని సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో భూపాల్ రెడ్డిని కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ప్రాథమిక విఁధులైన గ్రామపంచాయతీ ఆఫీస్ నిర్వాహణ, గ్రామ సభ లు, గ్రామ సందర్శనలు, మంచినీటి సరఫరా, ట్యాక్స్ వసూలు వంటి విఁధులు నిర్వహించుకుంటూ అదనంగా శాసనసభ,పార్లమెంట్ ఉఎన్నికల నిర్వహణ, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఇంటింటి సమగ్ర సర్వేలు వాటి ఆన్‌లైన్ నమోదు చేస్తూ రాత్రి పగలు తేడా లేకుండా విఁధులు నిర్వహిస్తున్నామన్నారు. అయినపప్పటికి ప్రభుత్వం కార్యదర్శులకు ఎటువంటి అదనపు వేతనం చెల్లించకపోయిన నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల శ్రమను పరిగణలోకి తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను మండలాల వారీగా, ప్రభుత్వ సెలవులను కొనసాగిస్తూ,తగిన పారితోషకం ఇచ్చే విఁదంగా అఁదికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఁదికారులు ప్రతిఒక్కరు సహకరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శులు సైదులు,నాగుల్‌మీరా, రఫీ,శరత్, ప్రవీణ్,సిసింద్రీ,నాగమణి,రవీందర్,రవి పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**- పిఆర్టియు మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా**

**- సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 3వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలనీ పిఆర్టియు మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం.నటరాజు ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలకు హాజరై మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని అవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ నెల 10న మంగళవారం నుండి సమ్మె చేపడుతున్నామని విద్యాశాఖలో పెన్ డౌన్, చాక్ డౌన్, సిస్టం డౌన్ కొనసాగిస్తామని చెప్పారు. దీనితో కేజీబీవి (కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలల్లో), యుఆర్ఎస్ (అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్), భవిత సెంటర్‌లల్లో బోధన నిలిచి పోనుందని తెలిపారు. కెజిబివి ఉపాధ్యాయురాలు ఐతరాజు రేణుకా మాట్లాడుతూ ఈ సమ్మెలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది, క్లస్టర్ పాఠశాలల సిబ్బంది, ఉన్నత పాఠశాలలోని ఒకేషనల్ ఇన్‌స్ట్రక్షన్స్టక్టర్ సిబ్బంది పాల్గొనడం వలన టెక్నీకల్ ఆన్లైన్ పనులు, యుడైస్, అపార్, మధ్యాహ్న భోజన బిల్స్ లాంటి కార్యక్రమాలకు ఆటంకాలు ఏర్పడనున్నాయనీ తెలిపారు.33 జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంగా జిల్లా స్థాయిలో ఈ సమ్మె నిర్వహించనున్నామని తెలిపారు. 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామనీ అవేదన వ్యక్తం చేశారు. భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మేడి సావిత్రి, కస్తూర్బా గాంధి పాఠశాల ఉపాధ్యాయులు వసంత, జి.స్వాతి,ధనమ్మ, రమణ, గీత, బోధనేతర సిబ్బంది అలివేలు, కమలమ్మ, సుజాత, మంగమ్మ, నాగమణి, భారతి, ఎంఐఎస్ దివ్య, సీసీఓ చంద్రమౌళి, ఐఈఆర్పి ఇందిర, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్షర్ అంజయ్య, సీఆర్పీలు జీడిమడ్ల సైదులు, ఐతగొని సతీష్ పాల్గొన్నారు.

# నూతన కానిస్టేబుల్‌లకు పోలీస్ స్టేషన్‌ల వారీగా కేటాయింపు

*(మొదటిపేజీ తరువాయి)*

ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి అన్నారు. విధులతో పాటుగా మీ యొక్క ఆరో గ్యం కాపాడుకోవాలని ప్రతి రోజూ వ్యాయామం, క్రీడలు లాంటి వాటిని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను,సిబ్బంది పాల్గొన్నారు.

# 1.640 గ్రాముల గంజాయి సీజ్ చేసిన మోతే పోలీసులు

*(మొదటిపేజీ తరువాయి)*

ఖమ్మంకు వచ్చారు. బత్తుల విరాట్, బత్తుల హరీష్, షేక్ హుస్సేన్ భాష అనే ముగ్గురు సుభాష్‌ను కలిసి అతని వద్ద ఉన్న గంజాయిని తీసుకొని స్కూటీ డిక్కిలో పెట్టుకొని నలుగురు కలిసి రెండు బైక్‌ల పై బయలుదేరి మామిల్లగూడెం గ్రామ శివారులో గల సింగరేణి టోల్ ప్లాజా వద్దకు రావడం జరిగింది. బత్తుల హరీష్ బత్తుల విరాట్లకు పరిచయమున్న గంజాయి తాగే అలవాటు ఉన్న ఏ-4 వెలుగు జయసింహ ఏ-5 దోసపాటి కళ్యాణ్ రామ్, ఏ-6 పగడాల ఉదయ్ కుమార్ రెడ్డి, వెలుగు ఆనంద్, కొండా ఉదయ్‌లను టోల్ ప్లాజా వద్ద గల వెంచర్‌కు రమ్మన్నారు. టోల్ ప్లాజా వద్ద గల వెంచర్ కి వచ్చిన వారిని నమ్మదగిన సమాచారంపై మోతే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగినది. గంజాయి వాహనాలు, మొబైల్స్ మొత్తం వాటి విలువ 7,70,000 ఉంటుందని అంచనా వేయడం జరిగింది. పట్టుబడి చేసిన దాంట్లో మోతే ఎస్సై యాదవేంద్ర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ వీరస్వామి, రామ నర్సయ్య, సుమన్, షరీఫ్‌లను పర్యవేక్షణ చేసిన సిఐ రామకృష్ణారెడ్డిలను ఉన్నతాధికారులు అభినందించారు.

# సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు సంఘీబావం

కనగల్, మేజర్‌న్యూస్ ః మండ కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల,కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు గత మూడు రోజుల నుంచి నిరస దీక్షలు చేపట్టారు. వారికి పీఆర్‌టీయూ మండల అద్యక్షుడు సైదిరెడ్డి, కేశవులు, వెంకటేశం, రామకృష్ణరెడ్డి,మురళీమోహన్‌రెడ్డి,శివ,లు సంఘీబావం తెలిపారు.

# ఆయప్ప స్వామి పడిపూజ

కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని జి.యడవల్లి గ్రామంలో సోమవారం హరిహార పుత్ర ఆయప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయప్ప స్వామి 18 మెట్లను అమర్చి పూజలు నిర్వహించారు.అనంతరం స్వాములకు, భక్తులకు కఠమహేశ్వర స్వామి వారి ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో గురుస్వామి సుబ్రమణ్య శర్మ,ఆయప్ప స్వాములు, శబరిగిరిష బజన బృందం ఆద్వర్యంలో పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్ళు భక్తులకు శుభవార్త



హాలియా, మేజర్‌న్యూస్ : అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్ళు భక్తులకు నల్లగొండ డిపో నుండి 13-12-2024 శుక్రవారం రాత్రి 08.00 గంటలకు నల్గొండ నుండి బయలుదేరి 14.12.2024 శనివారం ఉదయం 08.00 గంటలకు "కాణిపాకం" స్వామి వారి దర్శనం చేసుకొని, మద్యాహ్నం భోజనం తరువాత, 02..00 గంటలకు కాణిపాకం నుండి బయలుదేరి సాయంత్రం 05.00 గంటలకు "శ్రీపురం గోల్డెన్ టెంపుల్ " దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 08.30 గంటలకు గోల్డెన్ టెంపుల్ నుండి బయలుదేరి రాత్రి 12.00 గంటల లోపు అరుణాచలం చేరుకొని, తెల్లవారితే ఆదివారం 15వ తేదీన "పౌర్ణమి" నాడు అరుణాచల 'గిరి ప్రదక్షిణ' పూర్తి చేసుకొని, సాయంత్రం 05.00 గంటలకు నల్గొండకు తిరుగు ప్రయాణం ఉంటుంది. తేది: 16.12.24 సోమవారం ఉదయం 08.00 గంటలకు నల్గొండ కు చేరు కనబడుతుంది. బస్సు చార్జీల వివరాలు: (టోల్ ప్లాజా, బార్డర్ టాక్స్ కలిపి) సూపర్ లగ్జరీ బస్సు:- పెద్దలకు రూ.4000/-, చిన్నపిల్లలకు : రూ.2200/- డీలక్స్ బస్సు: పెద్దలకు : రూ.3800/- చిన్నపిల్లలకు : రూ.2000, పూర్తి వివరాలకు ఈ క్రింది అడ్రస్ కు సంప్రదించండి. కంట్రోలర్ -హాలీయ, సంపత్ కుమార్ ఫోన్ 9640000040. టీ, టిఫిన్, భోజనం, దర్శనం టికెట్లు మరియు వసతి ఖర్చులు ఎవరివి వారే భరించాలి.

### చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు

# మంజురు అయిన 108 అంబులెన్స్



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు108 అంబులెన్స్ మంజురు అయింది ఈ అంబులెన్స్ను సోమవారం డాక్టర్ కస్తూరి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు పీహెచ్సీలో 108 అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో 108కు ఫోన్ వచ్చిన వెంటనే ఇక్కడ నుండి సర్వీస్ ఉంటుందని తెలిపారు. అంతేకాక అత్యవసర పరిస్థితుల్లో స్థానికులు నేరుగా వచ్చి 108 సేవలను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిమ్మల సుభాష్, ప్రియాంక, సుశీల, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### నిరసన దీక్ష చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగులకు

# సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

చిలుకూరు, మేజర్‌న్యూస్ : సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న తమను రెగ్యూలర్ చేయాలని అప్పటి వరకు మినిమం స్కేల్ పాటించాలని డిమాండ్ చేస్తూ మండల సర్వ శిక్షా ఉద్యోగులు ఎంఆర్‌సి కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం ఎంఈఓ గురవయ్య,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా ఉద్యోగులు సంఘం మండల అధ్యక్షులు చింత తేజ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కవిత,కోశాధికారి కృష్ణమూర్తి, స్పందన, ఝాన్సీరాణి, సుమలత, విజయనిర్మల, రాద, శ్రీదర్, నరసింహారావు, శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండించిన గౌని రాజా రమేష్ యాదవ్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. చిన్నపిల్లవాడి దగ్గర నుండి ముసలి వాళ్ళ వరకు తెలిసిన నిజం కేసిఆర్, కెసిఆర్ కుటుంబం వల్ల ఈ రాష్ట్రం భ్రష్టు పట్టిందన్నారు. నోముల భగత్ మీ వ్యాఖ్యలకు ఎమ్మెల్యే జైవీర్ అవసరం లేదు.. యువజన కాంగ్రెస్ నాయకులమే చర్చకు సిద్ధంగా ఉన్నాం. మీరు తీసుకొచ్చిన మున్సిపాలిటీలో తీసుకొచ్చిన నిధులు ఎన్ని, అభివృద్ధి ఎంతో లెక్క చెప్పాలన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చెయ్యడం వల్ల పక్కన ఉన్న అనుముల,ఇబ్రహీంపేట,ఈశ్వర్ నగర్ గ్రామాలలో ఏం అభివృద్ధి జరగలేదని అన్నారు. అభివృద్ధి కోసం వాడాల్సిన నిధులను ప్లే గ్రౌండ్స్, నాన్ వెజ్ వెజ్ మార్కెట్ల, కమిటీ హాల్ పేరుతో అవసరం లేని చోట నిర్మించి నిధులను దుర్వినియోగం చేశారన్నారు. గతంలో గ్రామపంచాయతీలో 45 మంది కార్మికులకు ఉచితంగా ఉపాధి కల్పించిన ఘనత జానారెడ్డి గారెదన్నారు. వారు అందరూ అనుములవారే అనడం సరికాదన్నారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత చేర్చుకున్న 28 మంది దగ్గర ఏ ఒక్క రూపాయి తీసుకోకుండా కార్మికులను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. కమిషన్ల పేర్లతో, మీరు, మీ నాయకులు, మీ చెంచా గాళ్లు బాగుపడడం తప్ప నియోజకవర్గ ప్రజలు ఏమాత్రం బాగుపడింది లేదన్నారు. గెలిచిన సంవత్సరంలోనే ఎమ్మెల్యే కుందుర్ జైవీర్ 160 కోట్లతో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయబోతున్నారన్నారు. గురుకుల రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులందరికీ నాణ్యమైన 7300 దుప్పట్లను సుమారుగా 50 లక్షల రూపాయలతో పంపిణీ చేసిన ఘనత కే.జె.ఆర్ ఫౌండేషన్ ది అన్నారు. సాగర్ - మాచర్ల హైవే బిసి స్కూల్‌కి హాస్టల్‌కి మధ్యలో సుమారు 70 లక్షల రూపాయలతో సొంత ఖర్చుతో ఎమ్మెల్యే జైవీర్ బ్రిడ్జిని నిర్మించబోతున్నట్లు తెలిపారు. సామాన్య కార్యకర్తలకు సొంత ఖర్చుతో 40 లక్షల రూపాయలతో వైద్యరంగంపరంగా ఆదుకున్న ఘనత కే.జి.ఆర్ ఫౌండేషన్ ది అన్నారు. అలాంటి వారి గురించి ఏం తెలవకుండా భగత్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ పథకాలనే నేను ఇచ్చిన నేనే చేసిన గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఏ ప్రభుత్వం ఉన్న, ఏ ఎమ్మెల్యే ఉన్న ప్రభుత్వ పథకాలు అనేది ప్రజలకు చేరడం జరుగుతుందన్నారు. కుందూరు జానారెడ్డిని కానీ, ఎమ్మెల్యేని కాని, ఎంపీని కాని ఇంకొకసారి ఏమైనా అంటే తగిన బుద్ధి చెప్పడం తప్పదన్నారు. ఉద్యోగస్తులను భయపెట్టి ట్రాన్స్ఫర్ చేపించే అలవాటు ఎమ్మెల్యేకి లేదన్నారు. దమ్ముంటే సాక్షలతో నిరూపించి మాట్లాడాలన్నారు. అలా భయభ్రాంతులకు గురిచేయాలి అనుకుంటే వివిధ ఉద్యోగాలలో ఉన్న మీ కార్యకర్తల ఉద్యోగాలు ఎప్పుడో తీసేవారం అన్నారు. కానీ అది మా నాయకుడు మాకు నేర్పించలేదన్నారు. మీరు అధికారం ఉపయోగించుకొని అధికారులతోటి కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను భయభ్రాంతులకు గురిచేసి కేసులు పెట్టించిన్నటుగా మా నాయకుడు ఎమ్మెల్యే జయవీర్ మీలాగా చెయ్యాలేదాన్నారు. అలా చేసి ఉంటే బిఆర్ఎస్ పార్టీలో ఏ కార్యకర్త ఉండేవాడు కాదు అని అన్నారు. పైసలకి పదవులు అమ్ముకునే నైజం మాది కాదన్నారు. యావత్ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఎంపీ చొరవతో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ సుమారు 8 వేల ఎకరాలకు పట్టాల పంపిణి కార్యక్రమం చేపట్టబోతున్నారు. ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. లేకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరేడ్ల నరసింహ, నాయకులు ముత్యాలు. యేసు రాజు, సురభి హరి బాబు, కుమార్, శ్రీకాంత్, మహేష్, శేఖర్, నితిన్, ప్రకాష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాలు నిబద్ధతతో పనిచేశాం

# ఆలేరును అగ్రభాగాన నిలిపాము

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి అగ్ర పదాలను నిలిపామని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. సంవత్సరం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి అభివృద్ధి జరగలేదని స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదని మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం గుట్ట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. తమ కార్యకర్తలపై కక్ష సాధింపు ధోరణి ప్రదర్శిస్తూ కేసులు పెడుతూ అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. ఇకపై అలా చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. కాలువలను తమ సొంత నిధులతో తొవ్వించామని అన్నారు. గతంలోని చెరువులన్నింటిని నింపిన ఘనత 9 అని అన్నారు. మిషన్ భగీరథ కింద నియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించమని అన్నారు. తాము గత పది సంవత్సరాలు కాలంలో నియోజకవర్గ ప్రజలకు తాగు సాగునీరు అందిస్తూ వచ్చామని ఏనాడు నీటి ఎద్దడి లేదని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రస్తుత ఎమ్మెల్యే తామే అభివృద్ధి చేసినట్లు తామే సాగు తాగుజాలను తెప్పించినట్లు మాట్లాడుతున్నారు. అని అందులో వాస్తవం లేదని అన్నారు. తాము నియోజకవర్గంలో బీటీ రోడ్లు, కాలేజీలకు, అంగన్వాడీలకు, గ్రామ పంచాయతీలకు, పక్కా భవనాలు నిర్మింప చేసామని అన్నారు. యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల సాధించిన ఘనత తమదే అని అన్నారు. దానిని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు తీసుకుపోతే తామే ఉద్యమించి నిలుపుదల చేయించామని అన్నారు. గంధ మల్ల ప్రాజెక్టును మంజూరు చేయించింది తామే అని అన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులు ఇప్పించిన ఘనత కూడా అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు తిరిగి కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని అందరి మదిలో అదే ఉందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని సంవత్సర పాలనలో వారు చేసినదేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తాము చేసిన అభివృద్ధి పనులకే వారు తిరిగి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నారని అన్నారు. తాము గతంలో చేసిన శంకుస్థాపనలకు తిరిగి మళ్లీ శంకుస్థాపనలు చేయడం ఏమిటని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశారు. శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు తాము కూడా తాము గత 15లలో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమని అన్నారు. అవసరమైతే ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ, పల్ల వెంకటరెడ్డి, మిట్ట వెంకటయ్య, గౌడ్, పేరబోయిన సత్యనారాయణ, తోటకూరి బీరయ్య, పాపట్ల నరహరి,భీమగాని నరసింహ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఆరే శ్రీధర్, వాసం రమేష్ తదితర టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 15న చౌటుప్పల్‌లో జరిగే మండల బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ పట్టణ కేంద్రంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ (యం) అని తెలియజేశారు. మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు, కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు. మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంనిస్తు న్నదని విమర్శించారు. నేడు దేశంలో నిరుద్యోగం పెంచుతుందని, పేదరికం కూడా మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయని వీటన్నిటికీ కారణం ప్రభుత్వ విధానాలని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని తెలియ జేశారు. సిపియం జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో ప్రజా సమస్యలు చర్చించి బవిష్యత్ పోరాటాలు నిర్ణయి స్తారని తెలియజేశారు. డిసెంబర్ 15, 16, 17న జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్‌లో గొప్ప జనజాతర బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తమ్మినేని వీరభద్రం, కేంద్రం కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ బహిరంగ సభలో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మంచాల మధు, బుచ్చిరెడ్డి, మండల పట్టణ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, కలుకూరి బిక్షపతి, కోట అశోక్, పత్తి బిక్షపతి, కోడె నరసింహ, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, మల్లారెడ్డి, వెంకటేష్, వీరారెడ్డి, చంద్రారెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి




హుజూర్‌నగర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఇటీవల కురిసిన భారీవ ర్షాల కారణంగా మండలంలోని గ్రామీణ రహదారి గుంతలమ యంగా మారాయిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని లక్కవరం నుండి శ్రీనివాసపురం వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంతలను ఆయన ఆ పార్టీ నాయకులతో పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై ఏర్పడిన గుంతలు ఏర్పడటంతో ప్రజలు ప్రమాదాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హుజూర్‌నగర్ బైపాస్ నుండి లక్కవరం, శ్రీనివాసపురం గ్రామాల వరకు సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఏర్పడిన గుంతలను అ'దికారులు పట్టించుకోక పోవడం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అన్నారు. రహదారిపై ఏర్పడిన గుంతల పట్ల అ'దికారులు,పాలకుల నిర్ల్యం తగద న్నారు. రహదారిపై రైతులు 'దాన్యం బస్తాలు ట్రాక్టర్లపై తీసుకవెళ్తున్న సమయంలో గుంటలలో బస్తాలు పడి రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇప్పటికైనా సంబం'దిత అ'దికారులు రహదారిపై ఏర్పడితన గుంతలతో పాటు ప్రమాదకరంగా మారిన కంప చెట్లను తొలగించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శీలం శ్రీను,తంగెళ్ల వెంకటచంద్ర,నూకల లక్ష్మీనరసమ్మ, గొమ్మగాని సైదులు,తంగెళ్ల గోపరాజు,కట్ట కష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం వలన పేదలకు ఎంతో మేలు

## కత్తుల సుదర్శన్ పద్మశాలి సత్రం అధ్యక్షుడు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అఖిల భారత పద్మశాలి అన్నసత్రం యాదగిరిగుట్ట ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారని ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తెలిపారు. కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సెంటర్ ఎల్బీనగర్ వారి వైద్య బృందంచే పరీక్షలు నిర్వహించారు, 130 మంది పరీక్షలు చేసుకున్నారు. అధ్యక్షులు బిపి, షుగర్ పరీక్షలు మరియు అవరం ఉన్నా వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జిగింది కత్తుల సుదర్శన్,కార్యాధ్యక్షులు డీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ చిక్కా దేవదాసు, పర్యవేక్షకులు మంగలంపల్లి బాలకృష్ణ, ఉపా ధ్యక్షులు చుంచు నాగ భూషణం కోమటి సత్యనారాయణ, కోశాధికారి బడుగు మల్లేశం, రాష్ట్ర పురోహిత సంఘం అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, పాశికంటి నాగ మూర్తి, కోడూరు రాజు, పట్టణ అధ్యక్షుడు యెర్రగుంట వెంకటేష్, ధర్మకర్తలు మార్గం యాదగిరి, మిర్యాల లక్ష్మీ, కైరంకొండ సుదీర్,బొమ్మ సూర్యనారా యణ, లక్ష్మి నారాయణ, పురుషోత్తం,డీకొండ వెంకటేష్, ఎర్రగుంట్ల శేఖర్, మెరుగు మదు ,అంకం రాజు,అంకం సత్తయ్య, భాగ్యలక్ష్మి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు. రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరి గుట్ట.

# గ్రామాల్లో పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలనీ ఎంపిడిఓకి వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలో అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశు ధ్యం పేరుకుపోయిందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వర్తింప చేయాలని సోమవారం మునుగోడు ఎంపిడిఓ మేకల భాస్కర్‌కు డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా చెట్లు పెరగడం వలన మూలమలుపుల దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం వలన మండలంలోని ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ప్రమాదాలు జరిగిన వార్తలు వింటున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన ప్రతి పేదవాడికి ఎలాంటి షరతులు లేకుండా వర్తించే విధంగా, అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గకుండా పేద ప్రజలకు ఇండ్లు వర్తించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారి వెంబడి మూలమలుపుల దగ్గర లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.తక్షణమే ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు నరేష్, శివ, యాదయ్యలు ఉన్నారు.

# ప్రాథమిక విధులు కాకుండా ఇతర శాఖల పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : పంచాయతీ కార్యదర్శుల ప్రాథమిక విధులు కాకుండా ఇతర శాఖల పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సోమవారం మునుగోడు ఎంపీడీవో మేకల విజయ భాస్కర్ కి మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క ప్రాథమిక విధులైన గ్రామపంచాయతీ ఆఫీస్ నిర్వహణ, గ్రామపంచాయతీ పరిపాలన,గ్రామసభలు, గ్రామ సందర్శన, మంచినీటి సరఫరా, ట్యాక్స్ వసూలు వంటి విధులను పక్కకు పెట్టి ఇతర శాఖ పనులను తమరి ఆదేశాల మేరకు ఎక్కువగా చేయడం వలన పెర్ఫార్మన్స్ తక్కువ ఉందని, తమరి ఆదేశాల మేరకు పై అధికారుల నుండి మెమోలు మరియు షోకాజ్ నోటీసులు అందుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇట్టి పనుల నుండి పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేల నిర్వహణ వంటి పనులు చేయుటకు అని వార్యమైనచో ప్రభుత్వ అధికారిక ఉత్తరాలు మండలాల వారిగా జారీ చేయగలరని కోరారు. పని ఒత్తిడి కారణంగా శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో సెలవు రోజులలో విధులు నిర్వహించినచో మాకు ఇతర పని దినాలలో వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో కార్యదర్శులు సైదులు, మానస, గీత, సరిత, సంగీత, స్వామీ, లింగస్వామీ, పుష్ప తదితరులు ఉన్నారు.

# మాజీ జెడ్పిటిసికి మాతృవియోగం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి యొక్క తల్లి సామల లక్ష్మమ్మ సోమవారము మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, తదితరులు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తించి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, అనంతరం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సోనియా గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే.ఎల్.ఎన్.ప్రసాద్, కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు మదర్, చందర్ రావు, నిరంజన్ రెడ్డి, కాజా మొయినుద్దీన్, నాగమల్లేశ్వరి, పాలూరి సత్యనారాయణ, గరినే శ్రీధర్, దేగ శ్రీధర్, మహమ్మద్ అజీమ్, బాగ్దాద్, పంది తిరపయ్య, బాగ్దాద్, పిడతల శ్రీను, కంపాటి శ్రీను, పత్తిపాక జనార్దన్, బాబా, నజీర్, ముస్తఫా, బసవయ్య, గంధం పాండు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**మోతె :** మండల కేంద్రంలో కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ఆరు దశబ్దాల ప్రజల



కలలను సహకారం చేస్తూ తెలంగాణకు ప్రత్యేక రాష్టాన్ని ప్రసాధించి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన తెలంగాణ తల్లిగా కొలిచే శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మోతె మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, మోతె గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి, ఏఐయుడబ్ల్యూఇసి జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి, మాజీ సర్పంచ్ గురిజాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ బొక్క యల్లారెడ్డి, హనుమా రెడ్డి, సామా రాంరెడ్డి, బొక్క వీరారెడ్డి, బొడ్డు నర్సయ్య, ఐతాబోయిన వెంకన్న,రేఖ మహేష్, తురక వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్ మోటే రజిత రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ ఎల్ల స్వామి, నాయకులు గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్, కర్నాటి బాలరాజు, దానయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చేరాల సుధీర్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు భానుచందర్ గౌడ్, సెక్రటరీ జింకల కుమార్, ముప్పిడి శ్రీనివాస్, బిట్ల గణేష్, ఎడ్ల లింగస్వామి, మహేందర్, కర్నాటి గణేష్, జయసూర్య, చేరాల మహేందర్, బాల్ నరసింహ, నవీన్, సతీష్, చింటూ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



**కనగల్ :** మండల కేంద్రంలో శ్రీమతి సోనియ గాంధీ జన్మదిన వేడుకలను



సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది బలిదానలు చేసి విద్యార్థులు చని పొతుఉంటే సోనియ గాంధీ తెలంగాణ రాష్ట్రంను ఇవ్వాలని బిల్లు పెట్టి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తనవంతు కృషిచేసిన త్యాగాన్ని గుర్తు చేసారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మందడి రాంచంద్రారెడ్డి,నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు గోలి జగల్‌రెడ్డి, నర్సింగు కృష్ణయ్యగౌడ్,హఫీజోద్దీన్,నర్సింగు వెంకటేశం, కరీముల్ల, శంకర్, పెరిక వెంకటేశం, గండమళ్ళ కోటేశ్,మండలి నర్సింహ్మా పాల్గొన్నారు.

**బీబీనగర్ :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ రుణం ఎప్పటికి తీర్చుకోలేనిదని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బెండె ప్రవీన్,సామల వేణు,టంటం రఘు, నరేష్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోయిన్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షులు ఉప్పలాంచి శ్రీకాంత్, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సోమ శివ,మండల ఉపాధ్యక్షులు కట్ట వినోద్, నాయకులు టంటం లక్ష్మయ్య,ఎర్రం మనోహర్,కాసుల సత్యనారాయణ గౌడ్,అల్వా సత్తి రెడ్డి,మంగ అశోక్,దాతరి రవి,కాసుల మహేష్,పంజాల లాలయ్య గౌడ్,రాళ్ల బండి వెంకటేష్ గౌడ్,సదానంద్ గౌడ్,పంజాల ప్రదీప్ గౌడ్,రవిందర్ రెడ్డి,రాళ్ల బండి,మహేష్ గౌడ్,నెల్లుట్ల సుధాకర్, వీరేషం, రాధకృష్ణ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టి నాయకులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి, కేకు కట్‌చేశారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధి అని కొనియాడారు. సోనియాగాంధి ఆయురారోగ్యలతో నిండునూరేళ్ళు వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జన్ధార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, వంశీ, పార్టి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.





**పాలకవీడు :** కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆ'ద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్ర'దాత, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అ'ద్యక్షురాలు సోనియా గాం'దీ 78వ జన్మదినం వేడుకలు మండలంలోని జాన్‌పహాడ్‌దర్గా నందు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అ"ద్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, మాజీ ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్, మాజీ జడ్‌పిటిసి బుజ్జి మోతీలాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావులు జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రా'ర్ధనలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాం'దీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని, 60 సంవత్సరాల పోరాటం, నాలుగుకోట్ల ప్రజల కలలను సాకారం చేసిన సోనియమ్మకు ప్రత్యేక 'దన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లికి, వారికి తెలంగాణ రాష్ట్రం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో నీమానాయక్, మీసాల ఉపేందర్, జ్యోతి, నాగయ్య, శ్రీకాంత్, శేషు, శోభన్, మ'దు నాయక్, సుబ్బుగౌడ్,"లసైదా, రాము, చరణ్, సైదులు, రాణి, ఉమా, దావీద్, ప్రేమ్‌కుమార్,రమేష్,సతీయ్య,వీరారెడ్డి,మల్లేష్,శ్రీనివాస్, ఖాసీం పాల్గొన్నారు.

**హాలియా :** అనుముల మండలంలో హాలియా మున్సిపాలిటీ సెంటర్లో కాంగ్రెస్



పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనదంగా ఉందన్నారు.

**ఇది చేతల ప్రభుత్వం...**

ఇలా గెలిచి అలా ఎన్నికల హామీల అమలు షురూ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరి కట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ అలాంటి కుటుంబంలోకి వచ్చిన సోనియా గాంధీ రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ ప్రధాన మంత్రిపదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి మహనీయురాలు అని కొనియాడారు. ఆమె నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ 2009లో సారస్వత ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, వైస్ చైర్మన్ గౌరవ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, యువ నాయకుడు ఏసు రాజు, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మైనార్టీసెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకట్ రెడ్డి, గడ్డం రమణయ్య, కోట నాగిరెడ్డి, బాబు దిన్, భానుచందర్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి, చెరుకుపల్లి ముత్యాలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్, వర్కాల మల్లారెడ్డి, గోవర్ధన్, మస్తాన్ రావు, ఆంజనేయులు, గౌస్, లింగాల మహేష్, రామ్‌రెడ్డి, అనిల్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, జడ్పీహెచ్ఎస్ శాలిగౌరారం స్కూల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మారం వేణుగోపాల్ రెడ్డి, గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, మదనాచారి, భూపతి అంజయ్య, అల్లి సైదులు,దండెంపల్లి రామనరసయ్య, నరిగె శంభయ్య, చంద్రారెడ్డి, నోముల జనార్దన్,నక్క శంకరమ్మ మల్లేష్, నిమ్మల క్రిష్ణమూర్తి, బోడ విజయ్, పెరుమాండ్ల నరేష్, నోముల రవి, మారుపాక శ్రీదర్, నిమ్మల క్రిష్ణ, పాకల సతీష్, అనిల్, రమేష్ గరిగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన అమ్మ సోనియమ్మ పట్ల తెలంగాణ ప్రజలకు విశ్వాసం

**● కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన పట్ల ప్రజల్లో హర్షం ● హామీలను నెరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతున్న రేవంత్ సర్కార్ ● కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భీమిడి రామక్రిష్ణారెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన అమ్మ సోనియా గాంధీ పట్ల తెలంగాణ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి అన్నారు. సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో వే డుకలు ఘనంగా నిర్వహించామని ఆయన తెలిపారు. సోమవారం ఆయన సూర్యతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన సాగిస్తు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరంతరం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గత బారాస ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను అప్పుల ఊబిలో పడేసి ఆర్థికంగా దెబ్బతీసిందని విమర్శించారు. చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ ప్రజల సంక్షేమ పథకాలను పకడ్బందిగా అందిస్తుందని రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వంపై బురదజల్లి అప్రదిష్ట పాలు చేసే విధంగా ప్రయత్నిస్తున్నారని వారి మాటలను ప్రజలు విశ్వసించే స్థితిలో లేరాన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని తెలంగాణ గడ్డ సోనియా గాంధీని చిరకాలం గుర్తుంచుకుంటుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జనరంజకమైన పాలనను అందిస్తు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా భీమిడి రామక్రిష్ణారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్యులతో సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన సుధాకర్ మాదిగ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉప కులాల కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేసి ఆగస్టు 1 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉన్నదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ కులాల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డిసెంబర్ 10న విచారణ కమిషన్ డాక్టర్ షమీము ఆక్టర్ షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణలో భాగంగా అధ్యయనం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ కోసం రానున్నట్లు తెలిపారు. కమిషన్ కు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న 58 కుల సంఘం నాయకులు, ప్రజా సంఘ నాయకులు సామాజిక న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి సమర్ధించే 58 కులాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ వినతి పత్రాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో.. ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



చార్మినార్ మేజర్ న్యూస్: పాతబస్తీలోని బహదూర్పురా నియోజకవర్గం మహారాజ్గూంజ్, దూద్ బౌలి ప్రాంతంలోని అర్షిత రెయిన్బో బాలికల హోమ్ లో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో భంగంగా బాలికలతో కలిసి పులిపాటి రాజేశ్ కుమార్ కేక్ కట్ చేశారు, అలాగే విధ్యాతులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళను సహకారం చేసిన తెలంగాణ ప్రదాత అని, ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న ఆ పదవిని పార్టీ నేతలకు త్యాగం చేసిన త్యాగమూర్తి అని గుర్తుచేసుకున్నాం. ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, ఆరుఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాను చందర్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ, సుమంత్ సూరిశెట్టి, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎరయాలైఫ్‌స్పేసెస్ అనుబంధ సంస్థ ఎబిక్సక్యాష్ ప్రతిష్టాత్మక ఒప్పందాలు పొందింది

ERAAYA
Lifespaces Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎరయా లైఫ్స్పెసెస్ లిమిటెడ్ తన భారతీయ అనుబంధ సంస్థ ఎబిక్సక్యాష్ ద్వారా స్మార్ట్ టికెటింగ్ మరియు డేటా సెంటర్ సొల్యూషన్స్లో మరింత శక్తివంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఎబిక్సక్యాష్, కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ కోసం సమగ్ర టికెటింగ్ సొల్యూషన్ను విజయవంతంగా ప్రారంభించినట్లు కంపెనీ ప్రకటించింది. కోసం స్మార్ట్ ఎలక్ట్రానిక్ టికెటింగ్ మెషీన్లు మరియు ఇతర టికెటింగ్ సేవలను అందించేందుకు ఎబిక్సక్యాష్ రవాణా విభాగం ఐదేళ్ల పాటు స్మార్ట్ టెక్నాలజీ సొల్యూషన్ ప్రొవైడర్గా ఎంపికైంది. ఈ ఒప్పందం విలువ దాదాపు 1,335 మిలియన్లు. ఈ కొత్త టెక్నాలజీ అన్ని ప్రభుత్వ బస్సులపై అమలు చేయబడతుంది, ఇందులో మొదట 10,000 పరికరాలు మరియు రాబోయే ఐదేళ్లలో 15,000 పరికరాలకు విస్తరణ ఉండనుంది.ఆండ్రాయిడ్–ఆధారిత టికెటింగ్ పరికరాలు: ఈ పరికరాలు డిజిటల్ చెల్లింపులకు అనువైనవి, క్యాష్,యూ.పి.ఐ, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, స్మార్ట్కార్డ్లతో టికెటింగ్ చెల్లింపులను సమర్థవంతంగా నిర్వహిస్తాయి.

## వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కూలీ పనికని వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ కట్ట మైసమ్మ కాలనీకి చెందిన ఐనల యాకయ్య ఈ నెల 5 న ఉదయం మేస్త్రీ పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదు. భార్య రమాదేవి ఫిర్యాదులకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ మ్యాథ్స్ ఫోరం హయత్ నగర్ అబ్దుల్లాపూర్మెట్ మండల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హయత్ నగర్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ఎంఎన్ఓ దినేష్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, టీఎంఎఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, యాదయ్య, సులోచన, జ్యోతి, నాగ శైలజ, వివిధ మండలాలను విచ్చేసిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




చందానగర్,మేజర్ న్యూస్ : సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై సోనియమ్మ నినాదాలు చేశారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ రావు, జెరిపేటి రాంచందర్, రఘుపతి రెడ్డి, ఊరిటీ వెంకట్ రావు, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్ రాజ్, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు మరేలా శ్రీనివాస్, గఫూర్, విష్ణువర్ధన్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అజీముద్దీన్, కాటికే రాజేందర్, నర్సింహ గౌడ్, అయాజ్ ఖాన్, శివ కుమార్, సుదర్శన్, శివ కుమార్ ఆశీల, కృష్ణ, చిన్న, గోపాల్ , అశోక్, సుధాకర్, నర్సింహ, శ్రీహరి గౌడ్, కార్తీక్ గౌడ్, పద్మ రావు, రవి కుమార్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, దిలీప్, సాయి కిషోర్ ముదిరాజ్, హనీఫ్, రషీద్, కుమార్ యాదవ్, మౌలానా, యాదయ్య, వెంకట్ నారాయణ, చందానగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేందర్ కొడిచర్ల, హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షుడు జెరిపేటి రాజేష్, మహిళలు పార్వతి, తన్వీర్, జయ, శాంత, లలిత, పద్మ, విజయలక్ష్మి, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ కొత్త తయారీ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది

VIKAS
Lifecare
LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పర్యావరణ అనుకూలతకు పెద్దపీట వేసే దిశగా, వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ తన వ్యూహాత్మక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా రాజస్థాన్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ స్కీమ్ () కింద కొత్త తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సదుపాయం షాజహాన్పూర్ రికో ఇండస్ట్రియల్ ఏరియాలో 20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడుతుంది. డిసెంబర్ 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభించేందుకు కంపెనీ సిద్ధమవుతోందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.ఈ అత్యాధునిక సౌకర్యం , , థర్మోప్లాస్టిక్ రబ్బర్ , థర్మోప్లాస్టిక్ ఎలాస్టోమర్ వంటి అధునాతన పాలిమర్ మరియు రబ్బర్ సమ్మేళనాల తయారీలో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. 5,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో, ఈ సదుపాయం వార్షిక ఆదాయంలో 400–500 మిలియన్ల పెరుగుదల సాధించగలదని అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.రాజస్థాన్ ప్రభుత్వం అందించే రిప్స్ ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టుకు పలు ఆర్థిక ప్రయోజనాలు కల్పించబడుతున్నాయనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌ను తిట్టి, బస్ అద్దం ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ బస్ డిపో–2 కి చెందిన ఆర్టీసీ బస్సు 295462 ను బాచారం నుండి అఫ్జల్ గంజ్ రూట్లో వయా హయత్ నగర్ నుండి వెళ్తున్నాడు. హయత్నగర్ బస్టాండ్ దగ్గరకు వచ్చే వరకు ఎదురుగా నితీష్ రెడ్డి అనే వ్యక్తి వచ్చి ఆర్టీసీ డ్రైవర్ తో గొడవపడి, తిట్టి కుంట్లూరులో ఆవుతుంటే ఎందుకు ఆపకుండా వచ్చినవు అని దూషించి తనతో పాటుగా తెచ్చుకున్న కర్రతో బస్సు ముందు అద్దంను కొట్టగా ధ్వంసం అయ్యింది. ఈ విషయంలో ఆర్టీసీ డ్రైవర్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టులు



మెతె, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేశారు. తమ భార్యల పుస్తెలు అమ్మి పనులు చేశామని, అధికారులు ఏ పని చెప్పిన కాదన కుంట సేవాగుణంతో పని చేసినందుకు బిల్లులు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నరసింహారావు, శంకర్‌నాయక్, గంగులు, వీరస్వామి, కోటేష్, గాంధీ, భూమా, మల్సూర్, రన్సి బాబు, శ్రీనివాస్ రెడ్డి, ఉమ వెంకన్న, సాయి, పద్మ, నరసింహ రెడ్డి, కృష్ణ, రమేష్ అరెస్టు అయ్యారు.

***భూదాన్‌పోచంపల్లి :*** మాజీ సర్పంచుల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో సోమవారము



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మన్నె పద్మా రెడ్డి మరియు జూలూరు గ్రామ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, వెంటనే బిల్లులను ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ తమ అక్రమ అరెస్టులను నిరసించారు.

# రెయిన్‌బో స్కూల్లో ఘనంగా ఎల్లో డ్రెస్ వేడుకలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యార్థులు ఎల్లో డ్రెస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు వివిధ రకాల ఎల్లో డ్రస్సులు వేసుకొని రావడంతో రెయిన్బో స్కూల్ మొత్తం పసుపుమయం అయింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఖాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు శంకర్, సరఫరాజ్, సత్యనారాయణ, నరసింహ, కళమ్మ, ఉష, తదితరులు ఉన్నారు.




# రాచమల్ల వెంకట నారాయణ మృతి బాధాకరం

## – నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్

## అంతిమయాత్రలో పాల్గొన్న బంధువులు వివిధ పార్టీల నాయకులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడకొండ్ల ( వీటి నగర్)కి చెందిన రాచమల్ల .వెంకట నారాయణ బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్. రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం రాచమల్ల .వెంకట నారాయణ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాచమల్ల. వెంకట నారాయణ కుటుంబ సభ్యుల ను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... వెంకట నారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకట నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకటరెడ్డి..మాజీ సర్పంచ్ . కొండూరు. శ్రీదేవిశ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండూరు .భవాని పవన్ కుమార్, ఉప్పల .రమేష్,, కొండూరు. నరసింహ కుటుంబ సభ్యులు, వెంకటేష్, శ్రీకాంత్, వెంకట్ నారాయణ కుటుంబ సభ్యులు, సోదరులు, బంధువులు, వ్యాపారస్తులు, వర్తక సంఘం సభ్యులు ,ఆర్యవైశ్య సంఘం నాయకులు, బంధువులు, వివిధ పార్టీల నాయకులు , గ్రామస్తులు తదితరులు ఉన్నారు. వెంకట్ నారాయణ భౌతిక దేహం సాగర్ హైవే నుండి బయలుదేరి వారి పొలంలో దహన సంస్కారాలు బంధువుల సమక్షంలో చేశారు. కుటుంబ సభ్యుల రోదనలు చూసి పలువురు కంటతడి పెట్టారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

# అండర్-19 పిస్టల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన పవన్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరపున గచ్చిబౌలి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీలో జరిగిన అండర్ -19 ఎయిర్ పిస్టల్ విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా , భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన తప్పెట పవన్ 10 మీటర్ ఎయిర్ పిస్టల్ కాంపిటేషన్‌లో పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈసందర్భంగా జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.




# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలే అమలు పరచండి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గతేడాది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య కోరారు. సమాన పనికి సమాన వేతనం రెగ్యులరైజేషన్ మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు వంటి వాటిని వెంటనే సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అమలుపరచాలని గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేస్తున్నారు. తుంగతుర్తి ఎంఈఓ కార్యాలయం ముందు సోమవారం ఎస్ఎస్సి ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్సి ఉద్యోగులు వసంత ఉపేందర్ శ్రీను జ్యోతి సరిత రాజేష్ వెంకన్న విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన అందె సురేంద్రవర్మకు ఘన సన్మానం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో కోర్టులో ప్రభుత్వ ఉద్యోగం పొందిన చిలుకూరు మండలంలో ఆచార్యులగూడెం గ్రామానికి చెందిన అందె శ్రీనివాస్ సావిత్రమ్మ దంపతుల చిన్న కుమారుడు సురేంద్ర వర్మను ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా సన్మార్గంలో నడుచుకొని ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు సాధించి చేస్తున్న వృత్తిలో నీతి నిజాయితీ నిబద్ధత పాటించి కన్న తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు, రాబోయే రోజుల్లో యువత ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చి మండలంలోని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిచెలా కృషి పట్టుదల తో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపయ్య, చలిగంటి రాము , దశరథ, గణేష్, రిటైర్డ్ ఎంప్లాయ్ లింగయ్య, షఫీ, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చౌక్ల తండా మాజీ సర్పంచ్ సరితా రామోజీ నాయక్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, జ్యోతి భాస్కర్, లలితా దేవేందర్, అమలా బాలకృష్ణ, లలితా శ్రీనివాస్, సురేష్ ఉన్నారు

సూర్య



# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్




కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో నీ బాయ్స్ హై స్కూల్ నందు జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి బయో సైన్సు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చిన్న నాటి నుంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. టాలెంట్ టెస్టులు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడానికి నైపుణ్య సామర్థ్యాలు పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విభాగంలో రేఖ శ్రీ ప్రథమ, నరేందర్ ద్వితీయ, తెలుగు మీడియం ప్రథమ నవ్య,సుబ్బలక్ష్మి ద్వితీయ స్థానల్లో నిలిచారు. వీరికి ఈ నెల 18న సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగే బయోసైన్సు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు.ఇ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రాజు, కె.అశోక్ గౌడ్, హేమలత, రాణి, కొండా వెంకన్న, రాపర్తి రామ నరసయ్య, ధనలక్ష్మి, బిందులత, వీర బ్రహ్మచారి, చిన్నప్ప, ముక్తార్, బడుగుల సైదులు, జానకిరామ్, ఎస్కే ఖాజా మియా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఉదయం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రంలో సోమవారము ప్రీస్కూల్ విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ యూనిఫామ్స్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పుష్పలత, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ ఎం.జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళశాల భవన నిర్మాణంకు స్థల పరిశీలన

## కస్తూర్భా గాంధీ పాఠశాలను ఆకస్మీక తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



కస్తూర్భా గాంధీ పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్



స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్, ఆర్డీవో

కనగల్, మేజర్‌న్యూస్ : మండలానికి ఇటీవల మంజురైన జూనీయర్ కళాశాలకు, ఇండోర్‌స్టేడియంకు స్థలం పరిశీలన చేయాలని రోడ్డు భవనాలు సనీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం స్థల పరిశీలన చేసారు. సర్వేనెంబర్ 591,339, తహాసీల్దారు కార్యలయం వెనక బాగన ఉన్న ఎస్ఎల్‌బీసీ క్వార్టర్స్‌ను పరిశీలించారు. అనంతరం కనగల్ కస్తూర్భా గాంధీ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేసారు. పాఠశాల ఆవరణలో ఉన్న ఆపరిశుబ్రంపై ప్రిన్సిపల్ స్వప్నపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కళశాలలో 3 గదులలో బెంచీలు లేక కిందనే కుర్చుని విద్యార్థులు విద్యను అభ్యసించడం పై ఆరా తీసారు. అదేవిదంగా విద్యార్థులకు ఫర్నిచర్ సరిపడలేక పోవడంతో ప్రిన్సిపల్‌కు ఇంటర్‌బోర్డుకు లెటర్ పెట్టాలని సూచించారు. కస్తూర్భాలో గదులు, కిచెన్, టాయిలెట్స్‌లను ఆమే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు,ఇండోర్‌స్టేడియం సుమారు 10 ఎకరాల స్థలం అవసరముందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహాసీల్దారు పద్మ, మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోలి జగాల్‌రెడ్డి, నర్సింగు కృష్ణయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు హాపీజోద్దీన్, పగిడిపాటి సత్తయ్య, ఆర్‌ఐలు మద్రి యాదగిరి, సునిత తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మూలమలుపు

- నిత్యం పోచంపల్లికి పర్యటకుల రాక
- సూచిక బోర్డులు, రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు
- జలాల్‌పురం ఘటనతోనైనా ప్రమాదాలను నివారించేనా



జలాల్ పురం చెరువు కట్ట వద్ద ప్రమాదకరంగా మూలమలుపు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి అంతర్జాతీయ గ్రామీణ పర్యాటక గ్రామం. చేనేత ఇక్కత వస్త్రోత్పత్తికి ప్రసిద్ధికావడంతో హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉండడంతో నిత్యం వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేవారు, వ్యాపారులు వస్తుంటారు. ఈ రహదారిపై వాహనాల రద్దీ ఉంటుంది. అయితే ఈ రహదారిపై జలాల్‌పూర్ చెరువు కట్ట వద్దకు రాగానే ఇరువైపులా ప్రమాదకర మూలమలుపులు ఉన్నాయి. ఇరువైపులా చెట్లు, పొదలు దట్టంగా పెరిగి రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదరుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేంత వరకు సరిగా కనిపించవు. చెరువుకు గ్రీలింగ్(రక్షణ కవచం) గోడ లేకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూలమలుపుల సమీపంలో సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, చెరువుకు గ్రీలింగ్, రక్షణ గోడ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు, పొదలను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శనివారం రోడ్డు దుర్ఘటన జరిగిన నేపథ్యంలో ఐదుగురు యువకులు మృతి చెందిన ఘటనతోనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రమాదాలను నివారిస్తారా లేదా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువు సమీపంలో మూలమలుపులు ఉన్నాయి. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూలమలుపుతో చెరువులోకి దూసుకెళ్తున్న వాహనాలు

- ఈ ఏడాది జూలై 17న ఇటుకల లోడుతో వెళ్తున్న లారీ మూలమలుపు వద్ద అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది.డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.
- 2023 జూలై 24న చెరువు కట్టపై పండ్ల లోడుతో వెళ్తున్న వాహనం బోల్తా పడింది. అదే ఏడాది డిసెంబర్లో జరిగిన ప్రమాదంలో ప్రశాంత్ అనే యువకుడు మృతిచెందాడు.
- 2020 జూలై 24న హైదరాబాద్లోని ఎల్బీ నగర్కు చెందిన జింక వంశీ, తన స్నేహితులతో కలిసి పోచంపల్లి మండలం రాంలింగంపల్లిలోని బంధువులకు పెళ్లి పత్రిక ఇవ్వడానికి వస్తుండగా... ఇదే మలుపు వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. వంశీ మృతిచెందగా, మిగతావారు బయటపడ్డారు.
- 2020 జూన్ 26న చెరువు కట్ట మలుపు వద్ద ఎదురెదురుగా వచ్చిన కారు, బైక్ ఢీకొన్నాయి. కారు చెరువులోకి దూసుకెళ్లింది.
- ఇక పదుల సంఖ్యలో ద్విచక్రవాహనలు అదుపుతప్పి చెరువులో పడి చాలా మంది గాయాలపాలయ్యారు.

ఇకనైనా మూలమలుపు వద్ద ప్రమాదాలను నివారించడానికి అధికారులు సూచిక బోర్డులను , రక్షణ గోడను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# స్పెషల్ ప్యాకేజీ కింద రామడుగు గ్రామం అభివృద్ధి పనులు శంకుస్థాపన



హాలియా, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆశీస్సులతో స్పెషల్ ప్యాకేజీ కింద రామడుగు గ్రామ అభివృద్ధికి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. అందులో భాగంగా తిమ్మాపురం – రామడుగు బిటి రోడ్ చెరువు కట్ట 500 మీటర్లు సీసీ రోడ్డు 500 మీటర్లు రాముడు నుండి వాగులకు డ్రైనేజీ వర్క్. రైతు వేదిక నుండి రాముడు వరకు దేవుని మాన్యం మట్టి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు నిమ్మల లక్ష్మా రెడ్డి. మాజీ ఎంపీటీసీ ఎల్లమ్మ యాదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మందడి సుధాకర్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ లీడర్స్ వొట్టి కోటి శ్రీనివాస్ గద్దల కొండలు, యాదయ్య, నరసింహా, గ్రామ మహిళలు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.